# మిర్రర్.... ఏమిటి మనిషి

వెంటనే విజయవాడ వెళ్ళవలసి వచ్చింది. వాయిదా వెయ్యటానికి వీలులేని కొంపలంటుకుపోయే వ్యవహారం.

వెంటనే బ్రీఫ్ కేసులో అన్ని సర్దుకుని బస్ డిపో చేరుకున్నాను. అప్పటికే సమయం రాత్రి ఎనిమిది దాటింది.

పెళ్ళిళ్ళ సీజను కావటంవల్ల బస్సు డిపో కోలాహలంగా అచ్చు పెళ్ళి వారిల్లులా వుంది.

కిక్కిరిసిన ప్రయాణీకులతో ఆ ప్రదేశం పెద్ద గందరగోళంగా. అంతకంటె ఎక్కువ అయోమయంగా ఎవరికి ఎవరో ఏమీ అంతుపట్టకుండా వుంది.

ఆ సముద్రంలో ఈదుకుంటూ 'కరెంటు బుకింగ్" కౌంటరు చేరుకున్నాను. అప్పటికే దాని ముందు ఓ పాతిక మందిపైగా క్యూలో నిలబడివున్నారు.

టైము ఎనిమిదిన్నర అయింది. కనీసం తొమ్మిది గంటల బస్సులోనైనా బయలుదేరగలిగితే బాగుండుననిపించింది.

అయితే అరగంట కాలం గడిచినా, క్యూ మాత్రం ఒక్క అడుగు ముందుకు కదలలేదు.

అసలు పరిస్థితి ఏమిటో తెలియదు. ఎన్నో బస్సులు బయలుదేరి వెళ్తూనే వున్నాయి.

"బస్సులు అన్నీ అడ్వాన్సు బుకింగ్ లోనే నిండిపోయాయిట. ఒకటి అర కంటే ఎక్కువ ఖాళీలు వుండటంలేదు. అందుకే క్యూ కదలకుండా అలాగే వుంది" అన్నారు ఎవరో.

ఏంచేయాలో అంతుపట్టలేదు.

ఇన్ని బస్సులు బయలుదేరి వెళుతూంటే ఒక్క సీటు దొరక్కపోవటం ఆశ్చర్యమనిపించింది.

ఆశ్చర్యంతోపాటు విసుగు

విసుగులో ఏమీ చెయ్యలేని నిస్సహాయత.

అంతకంటె ఎక్కువగా ఎవరిమీదో కోపం.

"ఈ క్యూని నమ్ముకుంటే మనం తెల్లవార్లూ ఇక్కడే వుండిపోయేలా వున్నాము" అంటూ నా ముందు నిలుచున్న ఓ యువకుడు చిన్న ఛలోక్తి విసిరాడు.

"పోనీ ప్రైవేటు బస్సులు ఏమైనా వున్నాయేమో ట్రై చేద్దామా" అన్నాను నేను అతన్ని ఉద్దేశించి.

ఇంతలో — "విజయవాడకి ఓ స్పెషల్ బస్ వేసారట. అవతలి కవుంటర్‌లో టిక్కట్లు ఇస్తున్నారు" అన్నారు ఎవరో.

అంతే —

అంతా పరుగులు తీసుకుంటూ అవతలి కవుంటరు ముందుకు చేరుకున్నారు.

అందరితోపాటు నేనూను

ఇంతకు ముందున్న క్యూలో నా ముందు పాతిక మంది వుంటే ఈ సారి క్యూలో నా స్థానం పదవది. కొంతవరకు సంతోషించాను

పదినిముషాలు గడిచిపోయాయి.

"టిక్కట్లు బస్సులోనే ఇస్తున్నారు" అన్నారు మళ్ళీ ఎవరో.

ఇంకేముంది ?

షరా మామూలే।

చిన్నా పెద్దా అన్న భేదం లేకుండా అంతా శక్తి కొలదీ అంత దూరంలో నిలబడి వున్న విజయవాడ స్పెషల్ వేపుకు పరుగుతీయటం మొదలుపెట్టారు.

నేను చేరుకునేసరికి బస్సు సగం నిండిపోయింది. డోరు దగ్గర కుమ్ములాటగావుంది. నేను ఎక్కగలిగే సరికి సీట్లు అన్నీ నిండిపోయేలా వున్నాయి.


ఇంతలో—

"మాష్టారూ। ఇటు. మీ బ్రీఫ్ కేసు ఇలా ఇవ్వండి సీటు రిజర్వు చేస్తాను" అంటూ అంతకు ముందు క్యూలో పలకరించిన యువకుడు కిటికీలోంచి తల బయటకు పెట్టి నన్ను పిలవసాగాడు.

వెంటనే నా బ్రీఫ్ కేసు అతనికి అందించి, నేను ఎలాగో లోపలికి చేరుకున్నాను.

అతను తన ప్రక్కన నా బ్రీఫ్ కేసు వుంచి నా కోసం సీటు ఏర్పరచాడు. అతని సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ సీటులో సర్దుకున్నాను.

**మరో ఐదు నిముషాలలో బస్సు బయలుదేరింది. ఆ యువకుడు డబ్బు పోయినందుకు కలిగిన దుఃఖంతోనో లేక అందరినుంచీ చందాలు తీసుకోవలసి వచ్చినందుకు ఆత్మాభిమానం దెబ్బతినో కిటికీలోంచి బయటకు చూస్తూ వుండిపోయాడు. బస్సు పొలిమేరలు దాటింది.**



మరికొంత సేపటికి యూనిఫారం ధరించిన ఓ వ్యక్తి వచ్చి బస్సులో అందరికీ టిక్కెట్లు ఇష్యూ చేయడం మొదలుపెట్టాడు

అందరూ డబ్బు బయట కు తీసి రడీగా వుంచుకున్నారు. నేను బ్రీఫ్ కేసు తెరిచి కావలసిన డబ్బు సిద్ధంగా వుంచాను.

వున్నటుండి నా ప్రక్కనున్న యువకుడు కంగారు పడసాగాడు. నిలబడి తన పాంటు జేబులు వెతుక్కుంటున్నాడు.

మనిషి మహా ఆందోళన చెందసాగాడు.

“ఏమైంది; అలా కంగారు పడుతున్నారు” అన్నాను నేను.

"నా పర్సు కనబడటంలేదు" అన్నాడు అతను.

గొంతులోంచి మాట పెగిలి రావటంలేదు.

"మీ హేండ్ బేగ్ లో పెట్టారేమోచూడండి" అన్నాను అతని జిప్ బేగ్ చూపుతూ.

"బేగ్ లో పెటలేదండీ. ఇందాక క్యూలో నిలుచున్నప్పుడు నా జేబులో వుంది. తరువాత తియ్యలేదు" అన్నాడు.

అప్పటికే పరిస్థితి పదిమందికీ తెలిసిపోయింది.

"కంగారు పడకుండా వెతుక్కోండి. ఎక్కడికి పోతుంది"

—అంటూ నాలుగు వైపులనుంచి ఎవరికి తోచిన సలహాలు వారు ఇవ్వసాగారు.

ఆ యువకుడు అంతా మరోసారి వెతికాడు.

కానీ పర్సు దొరకలేదు.

"ఇందాక బస్సు కోసం పరుగెత్తడంలో ఎవరో జేబు కొట్టేసివుంటారు. డబ్బు అంతా అందులోనే వుంది" అన్నాడు అతను దుఃఖంతో కూడిన గొంతుతో.

ఇంతలో కండక్టరు మా సమీపానికి వచ్చాడు.

నేను డబ్బు చెల్లించి నా టిక్కట్టు తీసుకున్నాను.

"డబ్బు లేకపోతే బస్సు దిగండి" అన్నట్టుగా కండక్టరు ఆ యువకుడి వైపు చూసాడు.

అతడు నిస్సహాయంగా అందరివంకా చూడసాగాడు.

అతనికి కలిగిన నష్టానికి నేను చాలా చింతించాను.

"నేనొక నిరుద్యోగిని. ఉద్యోగాన్వేషణలో ఓ ఇంటర్వ్యూకి ఎటెండ్ చేయటానికి హైదరాబాదు వచ్చాను ఇక్కడ నన్ను ఆదుకునేవారు లేరు. ఇంటికి వెళ్ళటానికి డబ్బులేదు" అంటూ ఆ యువకుడు తన కష్టం నాతో చెప్పుకున్నాడు.

అలాటి కష్టం ఎవరికైనా రావచ్చు. అతని స్థితిలో నేనున్నా అంతేకదా అనిపించింది.

ఇలాంటి సమయంలోనే మనిషిని మనిషి ఆదుకోవాలి.

వెంటనే లేచి నిలబడి—

"జెంటిల్మెన్! ఈ యువకుడు దురదృష్టవశాత్తూ తన పర్సు పోగొట్టుకున్నాడు. ఇతని వద్ద ఒక్కపైసా మిగలలేదు. తోటి మనిషి కష్టంలో వున్నప్పుడు ఆదుకోవటం ప్రతిఒక్కరికి తెలిసినవిషయం. ఈస్థితిలో మనంఅందరం కలిసి ఇతను ఇల్లు చేరుకునేందుకు సహాయపడదాం అందుకు ముందుగా నేను ఐదురూపాయలు ఇతనికి సహాయంచేస్తున్నాను" అంటూ ప్రయాణీకులను ఉద్దేశించి చిన్నఉపన్యాసం ఇచ్చాను.

ప్రజలు మంచి మూడ్ లో వున్నారో లేక నా టోన్ కన్విన్సింగ్ గావుందో ఏమోగానీ ఐదు నిముషాలలో అంతా తలా ఒకటి రెండు రూపాయల చొప్పున నాకు అందించారు

ఎంత కలెక్టు అయిందో లెక్కపెటలేదు. కానీ అందులోంచి టిక్కెట్టుకు కావలసిన మొత్తంతీసి టిక్కెట్టుకొని ఆ యువకుడికి అందించాను.

మరో ఐదు నిముషాలలో బస్సు బయలుదేరింది.



## గుర్తు

జూకి వెళ్ళారు లక్ష్మి, లక్ష్మణరావు.

"ఏమండీ! ఆడ జిరాఫీ ఏదో మగ జిరాఫీ ఏదో ఎలా గుర్తుపట్టడం?" అడిగింది లక్ష్మి.

"వాటి విషయంలో ఆ ఇబ్బంది లేదు ఎందుకంటే ఆడ జిరాఫీ కొంచెం అణిగిమణిగి వుంటుంది" చెప్పాడు లక్ష్మణరావు.

—వి. మల్లిఖార్జునరావు (తెనాలి)

ఆ యువకుడు డబ్బుపోయినందుకు కలిగిన దుఃఖంతోనో లేక అందరినుంచీ చందాలు తీసుకోవలసివచ్చినందుకు ఆత్మాభిమానం దెబ్బతినో కిటికీలోంచి బయటకుచూస్తూ మౌనంగా వుండిపోయాడు.

బస్సు హైదరాబాదు పొలిమేరలుదాటి చీకటిలో దూసుకుపోసాగింది.

ప్రయాణీకులు అంతా సర్దుకుని నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నారు


చందాలుగావచ్చిన డబ్బులో మిగిలిన మొత్తం ఇంకా నాచేతిలోనె వుంది. ఎంత వుందో లెక్కపెట్టాలంటే వీలుగాలేదు. బస్ లో చీకటి. బయటకూడా చీకటి.

తరువాత చూడవచ్చు అనుకుంటూ డబ్బు నాజేబులో భద్రపరిచాను.

కొంతసేపటికి బస్సు నార్కట్ పల్లి చేరుకుంది.

ఆ యువకుడు ఇంకా ఆత్మాభిమానంతోనూ పర్సు పోయినందుకు అవమానంతోనూ కుంచించుకుపోతూ శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు.

"చూడండి! పర్సుపోవటం అనేది ఎవరికైనా జరుగుతుంది. అంత మాత్రాన ఇలా బాధపడటం ఎందుకు. పోయినడబ్బు ఎలాగూ రాదు. అంతేకాక ఇందులో మీ అసమర్థత ఏమీలేదు. ఆ బస్సులోగల గందరగోళానికి ఎవరైనా ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనవలసి రావచ్చు" అంటూ అతనికి కొన్ని ఓదార్పు మాటలు చెప్పాను.





## అబద్ధం

"అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతా రంగా" అడిగాడు అనంతం, గిరి.

"అలా అయితే నాకందరూ ఆడపిల్లలే పుట్టేవారు"...చెప్పాడు గిరి.

—కె శేషిరెడి (మహబూబ్ నగర్)

అయితే జరిగిన విషయం ఎవరికీ గుర్తు లేదు. మిగిలిన ప్రయాణికులు ఎవరి ధోరణిలో వారున్నారు.

"రండి టీ తాగివద్దాము" అంటూ అతడ్ని మామూలు మనిషి చెయ్యాలని ప్రయత్నించ సాగాను.

"టీ తాగటానికికూడా డబ్బులు మిగలలేదు" అన్నాడు అతను దైన్యంగా.

"ఇవిస్తాను రండి"

"ఇప్పటికే మీ అందరి దయాధర్మంమీద ఈ పయాణం సాగిస్తున్నాను ఇంకా మీకు బుణపడదలుచుకోలేదు" అంటూ ఖచ్చితంగా చెప్పాడు.

ఏంచేయాలో నాకు అంతుపట్టలేదు.

అతనికోసం అని తోటి ప్రయాణీకులు చేసిన ధన సహాయంలో ఇంకా కొంత మిగిలింది. అది ఎంతవుందో తెలియదు.

అతను విజయవాడనుంచి ఇంకా ఎంత దూరం వెళ్ళాలో! అతనికి నచ్చచెప్పి మిగిలిన డబ్బు కనీసం విజయవాడలోనైనా అతనికి అందచెయ్యాలని నిశ్చయించుకున్నాను.

తెలతెలవారుతుండగా బస్సు విజయవాడ చేరింది.

అంతా బిలబిలమంటూ బస్సు దిగసాగారు.

ఇంతలో ఆ యువకుడు ఎంతో ఆనందంగా "నా పర్సు దొరికింది సార్" అన్నాడు.

"ఎక్కడ?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"ఇదో ఇక్కడే సీటుకింద పడి వుంది. రాత్రి కంగారులో సరిగా చూసుకోలేదు. అంతే గాక బస్సులో అంతగా వెలుగులేక కనబడ లేదు" అన్నాడు తేలికపడ్డ హృదయంతో.

అప్పటికే బస్సులో ప్రయాణీకులు అంతా దిగారు.

"అన్నట్టు ఈ డబ్బు తీసుకోండి. రాత్రి మీరు నా టిక్కెట్టు కోసం పెట్టిన ఖర్చు" అంటూ పర్సులోంచి డబ్బుతీసి నా చేతిలో వుంచాడు.

"నేను గుంటూరు వెళ్ళాలి. ఆ బస్సు రడీగా వుంది" అంటూ నేను మరో మాట చెప్పడానికి వీలు లేకుండా బస్సు దిగి అతను వెళ్ళిపోయాడు.

రాత్రి మిగిలిన డబ్బు, ఇప్పుడు ఈ యువకుడు ఇచ్చిన మొత్తం అంతా నా చేతిలోఉంది. ఆ డబ్బును నా స్వార్థానికి ఉపయోగించుకో వచ్చునని సంతోషించాను.

కాని, పర్సు దొరికిం తర్వాత ఆ యువకుడు తన టిక్కెట్టు ఖరీదు చెల్లించటం మనిషిలో గల నిజాయితీకి నిదర్శనం.

అయితే అలాంటి వ్యక్తినుంచి నేను నేర్చు కోవలసింది ఎంతో వుందనిపించింది.

క్షణం సేపు ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాను.

తిన్నగా రైలు స్టేషనుకు వెళ్ళి ఆ డబ్బుతో ఇంత ఆహారం కొని, అక్కడ జీవచ్ఛవాల్లా పడివున్న బిచ్చగాళ్ళకి పంచిపెట్టాను.

ఆ తరువాత తేలికపడ్డ హృదయంతో ముందుకు సాగిపోయాను.

✻


బైద్యనాథ్ వారి సమర్పణ



బైద్యనాథ్

మాదీఫల రసాయనము

సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2

ఫోన్ నెం : 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగార ములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/MPR 18T